సాక్షి
విశాఖపట్నం
శనివారం । 23 । డిసెంబర్ । 2023



భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు

సింహగిరిపై దివీస్ లేబొరేటరీస్ ఏర్పాటు చేసిన నాలుగు ఆర్వో వాటర్ ప్లాంట్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. 8లో



ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండగ పురస్కరించుకొని జీవీఎంసీలో శుక్రవారం సూపరింటెండెంట్ హెన్నా నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. 8లో

సీరియల్స్ పైనే దృష్టంతా..



టీవీ సీరియల్స్ ద్వారా తనకు ఎనలేని ఆదరణ లభించిందని బుల్లితెర కథానాయిక మేఘనా లోకేష్ అన్నారు. 8లో

ఆటకు సిద్ధం

- ఆడుదాం ఆంధ్రాకు విశేష ఆదరణ
- జిల్లాలో 1,33,072 మంది క్రీడలు ఆడేందుకు నమోదు
- కాంపిటేటివ్ క్రీడలకు 1,12,375 మంది రిజిస్టర్
- నాన్ కాంపిటేటివ్ క్రీడలకు 20,697 మంది ఆసక్తి
- 607 సచివాలయాల పరిధిలో సర్వే పూర్తి
- 100 శాతం కిట్లు రాక



వేములవలస సచివాలయంలో క్రికెట్ కిట్లు

సాక్షి, విశాఖపట్నం : మట్టిలో మాణిక్యాలను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికలపై నిలబెట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అడుగులు వేస్తోంది. గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనాన్ని పెంపొందించడంలో భాగంగా వ్యాయామం, క్రీడలను ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్రా' నిర్వహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా.. గ్రామాలు, పట్టణాలు, నగరాలు అనే బేధం లేకుండా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కాంపిటేటివ్, నాన్ కాంపిటేటివ్ క్రీడలను ఆడేందుకు 15 ఏళ్లకు పైబడిన క్రీడాకారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఏటా డిసెంబర్‌లో ఆడుదాం ఆంధ్రా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకూ 47 రోజుల పాటు పండగ వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 607 సచివాలయాల పరిధిలో క్రీడాకారులు జోరుగా రిజిస్టర్ చేసుకుంటున్నారు. సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఐదు దశల్లో పోటీలు నిర్వహించనున్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో క్రీడాకారులు పోటీ పడనున్నారు. ఈ ఆటలకు సంబంధించిన కిట్స్ ఇప్పటికే సచివాలయాలకు చేరుకున్నాయి. క్రీడాకారుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు ముగిసింది. ఇప్పటి వరకూ 1,33,072 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో కాంపిటేటివ్ క్రీడలకు 1,12,375 మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఇందులో 69,766 మంది పురుషులుండగా 42,609 మంది మహిళలున్నారు. అదేవిధంగా నాన్ కాంపిటేటివ్ క్రీడలకు 20,697 మంది రిజిస్టర్ చేసుకున్నారు. వారిని టీమ్‌లుగా విభజించే దశలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించిన వివరాలపై ఓ లుక్ వేద్దాం.

పకడ్బందీగా ఏర్పాట్లు



సచివాలయ స్థాయిలో ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయి. వీటికి సంబంధించిన ఏర్పాట్లు మొత్తం పూర్తి చేశాం. ఇప్పటి వరకూ వచ్చిన ఎక్విప్‌మెంట్ మొత్తం ఆయా సచివాలయాలకు పంపిణీ చేశాం. ఆయా క్రీడలకు అనుగుణంగా మైదానాలు గుర్తించి మ్యాపింగ్ చేశాం. టీముల ఏర్పాటు దాదాపు తుది దశకు చేరుకుంది. క్రీడా ప్రాంగణాలు సిద్ధంగా ఉంచాలని ఆయా ప్రాంతాల అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

– కేఎస్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్

జిల్లాలో ఆడుదాం ఆంధ్రా యూనిట్స్	19 (మండలాలు)
గుర్తించిన మైదానాలు	159
జిల్లా వ్యాప్తంగా కావాల్సిన ఎక్విప్‌మెంట్	21,544
ఇప్పటి వరకు వచ్చిన ఎక్విప్‌మెంట్	21,544
ఇప్పటి వరకూ ఏర్పాటు చేసిన టీమ్‌లు	12,632
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	1800
5 క్రీడల్లో ఇప్పటి వరకూ ఏర్పాటైన పురుషుల టీమ్‌లు	6,970
ఇంకా ఏర్పాటు కావాల్సిన మెన్ టీమ్‌లు-	958
5 క్రీడల్లో ఇప్పటి వరకూ ఏర్పాటైన మహిళా టీమ్‌లు-	5,662
ఇంకా ఏర్పాటు కావాల్సిన మహిళా టీమ్‌లు	842
ఏర్పాటైన క్రికెట్ మెన్ టీమ్‌లు	2,301
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	293
ఏర్పాటైన క్రికెట్ వుమెన్ టీమ్‌లు	307
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	22
ఏర్పాటైన బ్యాడ్మింటన్ మెన్ టీమ్‌లు-	2,677
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	507
ఏర్పాటైన బ్యాడ్మింటన్ వుమెన్ టీమ్‌లు	3,041
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	630
ఏర్పాటైన వాలీబాల్ మెన్ టీమ్‌లు	879
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	69
ఏర్పాటైన వాలీబాల్ వుమెన్ టీమ్‌లు	390
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	8
ఏర్పాటైన కబడ్డీ మెన్ టీమ్‌లు	772
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	75
ఏర్పాటైన కబడ్డీ వుమెన్ టీమ్‌లు	780
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	49
ఏర్పాటైన ఖోఖో మెన్ టీమ్‌లు	341
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	14
ఏర్పాటైన ఖోఖో వుమెన్ టీమ్‌లు	1171
ఇంకా ఏర్పాటు చేయాల్సిన టీమ్‌లు	133



న్యూస్‌రీల్

వసతి గృహాల తనిఖీ



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న కల్పనాదేవి

విశాఖ విద్య: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస్య పాఠశాల, వసతి గృహాన్ని రాష్ట్ర పర్యవేక్షకురాలు ఎస్.కల్పనాదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతుల నిర్వహణ, వసతి గృహంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారంపై ఎలా ఉందనేది వారిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులందరికీ రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. సమగ్ర శిక్ష ఏఎల్ఎస్‌సీవో జి.శ్రీనివాసరావు, నిర్వాహకులు మంగపతి రావు, గీత పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీకి గోల్డెన్ పీకాక్ అవార్డు



గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకుంటున్న సింహాద్రి సీఎస్సార్ ప్రతినిధులు

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీకి గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) ద్వారా విశేష కృషి చేసినందుకు గాను ఎన్టీపీసీ సింహాద్రి ప్రతినిధులకు ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును బహూకరించారు. ఎన్టీపీసీ హెచ్ఆర్ మేనేజర్ కె.ప్రకాశరావు, సీఎస్సార్ ఎగ్జిక్యూటివ్ శివం ప్రతాప్‌సింగ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తమ సంస్థకు ప్రతిష్టాత్మకమైన అవార్డు దక్కినందుకు యాజమాన్య ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎస్సార్ ద్వారా సమాజాభివృద్ధికి అవసరమైన మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రకాశరావు, శివం ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. ముంబయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి యు.యు.లలిత్ తదితర ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు.

తొట్లకొండను సందర్శించిన బౌద్ధ భిక్షువులు



తొట్లకొండ సందర్శించిన బౌద్ధ భిక్షువులు

కొమ్మాది: బీచ్‌రోడ్డులోని ప్రముఖ బౌద్ధారామాలైన తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను వివిధ దేశాలకు చెందిన 40 మంది బౌద్ధ భిక్షువులు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అన్ని బౌద్ధారామాలను సందర్శిస్తున్నామని, ఇందులో భాగంగా వీటిని సందర్శించామని తెలిపారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆర్‌వీపురం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శంకరరావు, ఉపాధ్యాయులు

పద్మనాభం: మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం విజినిగిరి శంకరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్.రవికుమార్, రెడ్డిపల్లి శంకరరావు ఉపాధ్యాయులు పాఠశాలలో అభినందించారు. పాఠశాలకు చెందిన ఎస్.కిశోర్, కె.తులసీరామ్, ఎం.సాయికుమార్, టి.చరణ్, ఎం.హిందు, కె.శృతి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఈ నెల 24వ తేదీన జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు.

ఉత్తర ద్వార దర్శనానికి వేళాయె..



విద్యుత్ కాంతుల్లో సింహగిరిపై రాజగోపురం

- నేడు ఉత్తర ద్వారంలో వైకుంఠనాథుడిగా అప్పన్న దర్శనం
- దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న సింహగిరి
- ఉదయం 5.30 గంటల నుంచి 11.30 గంటల వరకే దర్శనాలు

సింహాచలం: ముక్కోటి ఏకాదశి పర్వదినాన శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని ఉత్తర ద్వారంలో వీక్షించే వేళయింది. సింహగిరిపై ఆలయ ఉత్తర రాజగోపురంలో శనివారం ఉదయం 5.30 గంటల నుంచి ఉదయం 11.30 గంటల వరకు శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వైకుంఠ నారాయణుడిగా శ్రీదేవి, భూదేవి సమేతుడై దర్శనమీయనున్నారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని దేవస్థానం, పోలీస్, ఆర్టీసీ, జీవీఎంసీ, విద్యుత్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, రెవెన్యూ, 108 తదితర శాఖల సమన్వయంతో విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. స్వామి దర్శనానికి 50వేల మంది భక్తులు వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు.

క్యూల్లో నడుస్తూనే స్వామిని దర్శించుకునేలా..

ఉచిత దర్శనం క్యూలు, 100, 300 రూపాయల దర్శన క్యూలు, 500 రూపాయల ప్రత్యేక దర్శన క్యూలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఉత్తర రాజగోపురం ఎదురుగా భక్తులు క్యూల్లో నడుస్తూనే పదిహేను నిమిషాల పాటు స్వామిని దర్శించుకునే ఏర్పాటు చేశారు. ఉత్తర ద్వారం దర్శనం కాగానే నేరుగా ఆలయంలోకి వెళ్లి నీలాద్రిగుమ్మం నుంచి మూలవిరాట్ దర్శనం చేసుకునేలా క్యూలు రూపొందించారు.

విక్రయానికి లక్ష లడ్డూలు

భక్తుల కోసం లక్ష లడ్డూల ప్రసాదాన్ని విక్రయానికి సిద్ధం చేశారు. అలాగే, దర్శనానంతరం భక్తులకు ఆలయ ప్రాకారంలో ఉచిత ప్రసాదం ఇచ్చే ఏర్పాటు చేశారు. అన్నప్రసాద భవనంలో పొంగలి, పులుసు అన్నప్రసాదంగా అందించనున్నారు. క్యూల్లో భక్తులకు మంచినీరు అందించేందుకు పది కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలయ రాజగోపురాన్ని, ఉత్తర రాజగోపురాన్ని, ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించడంతో సింహగిరి దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. భారీ ఎత్తున పుష్పాలంకరణ చేశారు. వేకువజామున 3 గంటల నుంచి సింహగిరికి ఆర్టీసీ, దేవస్థానం బస్సులు ప్రారంభమవుతాయి.

భారీ పోలీస్ బందోబస్తు

సింహగిరిపై నాలుగు వందల మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి తెలిపారు. సింహగిరిపై దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తితో కలిసి శుక్రవారం ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్టు ట్రాఫిక్ డీసీపీ జి.శ్రీనివాసరావు, ఏసీపీ రాజీవ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గోపాలపట్నం సీఐ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి రాత్రి 7 గంటల వరకే దర్శనాలు

అప్పన్న దర్శనాలు శనివారం నుంచి జనవరి 2వ తేదీ వరకు రాత్రి 7గంటల వరకు మాత్రమే లభిస్తాయని అధికారులు తెలిపారు. ఆలయంలో జరిగే రాపత్తు ఉత్సవాల సందర్భంగా ఈ మార్పు చేశామన్నారు.

వైభవుని ఆలయంలో..

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం శనివారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తామని, మధ్యాహ్నం 2 గంటలకు కొద్దిసేపు విరామం అనంతరం రాత్రి 10 గంటల వరకు స్వామి దర్శనాలు ఉంటాయని తెలియజేశారు. వైభవుడు సర్వాంగ వజ్ర కవచంతో దర్శనమిస్తారన్నారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశామని వివరించారు. షిఫ్ట్‌కు 75 మంది చొప్పున పోలీసులు భద్రతా చర్యలు పర్యవేక్షిస్తారన్నారు.



ముస్తాబైన ఉత్తర రాజగోపురం

జనవరి నాటికి 11,164 టిడ్కో ఇళ్లు రెడీ

అధికారులను ఆదేశించిన టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

సాక్షి, విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వచ్చే ఏడాది జనవరి నెలాఖరు నాటికి 1.50 లక్షల ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేయాల్సి ఉందని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో 11,164 టిడ్కో గృహాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి టిడ్కో సర్కిల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ ప్రతినిధులతో టిడ్కో గృహాల నిర్మాణాలపై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాల వ్యవధిలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేలా సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే చాలావరకు టిడ్కో గృహాలు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని కూడా యుద్ధప్రాతిపదికన ఈ నెలాఖరు లేదా రాబోయే జనవరి నెలాఖరు నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో నిర్మాణాలు పూర్తిచేసుకోనున్న 11,164 టిడ్కో ఇళ్లను సకల సదుపాయాలతో లబ్ధిదారులకు అందించేందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జీవీఎంసీ పరిధిలో 4,082, అనకాపల్లి జిల్లాలో 2,744, విజయనగరం జిల్లా సారిపల్లిలోని 352, సోనియానగర్‌లో 1,088, సాలూరులో 1,248, శ్రీకాకుళం జిల్లా పలాసలోని 912, ఇచ్ఛాపురంలో 192, ఆమదాలవలసలో 548 ఇళ్లకు సంబంధించిన ఇళ్లకు సంబంధించిన ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ప్రసన్నకుమార్ సూచించారు. ఈ సమీక్షలో క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వరరావు, టిడ్కో ఎస్ఈలు నరసింహమూర్తి, రామిరెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు మూడు జిల్లాల సీఎల్‌టీసీ సభ్యులు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అభినందనలు

- జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అద్భుతం
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రశంసలు



విజయవాడలో జరిగిన కేంద్ర ఎన్నికల సంఘం సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్

సాక్షి, విశాఖపట్నం : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిర్వహణ విషయంలో విశాఖ జిల్లా అధికారులు, సిబ్బంది అద్భుతంగా వ్యవహరిస్తూ నిబంధనల మేరకు జాబితాలో సవరణలు చేపట్టారని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు కలెక్టర్ డా.మల్లికార్జునను అభినందించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై రెండు రోజుల పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో విజయవాడలో సమీక్ష సమావేశం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా నుంచి కలెక్టర్ డా.మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకూ నిర్వహించిన ప్రక్రియకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను కలెక్టర్ కేంద్ర ఎన్నికల అధికారుల బృందానికి వివరించారు. ప్రతి ఇంటినీ సందర్శించి కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ. తప్పకపాటిస్తూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా జిల్లాలో శతశాతం పూర్తిచేయడం పట్ల కేంద్ర బృందం కలెక్టర్‌ను ప్రశంసించింది.

కేజీహెచ్‌లో పడకలు సిద్ధం

100 ఆక్సిజన్, 40 వెంటిలేటర్ పడకలను సిద్ధం చేసిన అధికారులు



కేజీహెచ్‌లో సిద్ధమైన ఆక్సిజన్ పడకలు

మహారాణిపేట: జిల్లాలో కరోనా కేసులు నమోదు కావడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కేజీహెచ్ క్యాజువాలిటీలోని ఐసోలేషన్ వార్డుతో పాటు మరో వార్డులో మొత్తం 140 పడకలను సిద్ధం చేశారు. క్యాజువాలిటీలో ఉన్న 100 పడకలకు ఆక్సిజన్ సౌకర్యం కల్పించారు. సీఎస్సార్ వార్డులో 40 పడకలను వెంటిలేటర్‌తో సిద్ధం చేసినట్లు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ తెలిపారు. కాగా.. కరోనా కొత్త వేరియంట్‌లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంత మందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి.

నగరంలో ముగ్గురికి కరోనా

విశాఖలో శుక్రవారం ముగ్గురికి కరోనా వైరస్ సోకింది. కొద్ది రోజులుగా దగ్గు,జ్వరం లక్షణాలతో ఉన్న వారికి పరీక్షలు చేయగా వారిలో ముగ్గురికి కరోనా కొత్త వేరియంట్ జెఎన్-1 నిర్ధారణ అయిందని ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ వీఆర్‌డీఎల్ నుంచి తీసిన ఈ శాంపిల్స్‌ను పూణేలో ఉన్న జీనోమ్ సీక్వెన్సీకు పంపినట్టు ఆయన వివరించారు. అక్కడ పూర్తిస్థాయిలో నిర్ధారణ జరగవలసి ఉందన్నారు. 21 మందికి పరీక్షలు చేయగా,ఇందులో ముగ్గురికి కరోనా వైరస్ సోకినట్టు తేలిందని ప్రిన్సిపల్ వివరించారు. చినముషిడివాడ, మధురానగర్, దసపల్లా హిల్స్ ఏరియాల్లో ఉన్న వ్యక్తులకు వైరస్ సోకిందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ప్రైవేట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Furthier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796960]

■ BPT (Physiotherapy) B.Sc., MLT (Lab Tech.) Courses in Vijayawada - Affiliated to Dr. YSR Health University - Clinical Training in GGH, VJA. Ph : 88866 54339, 78930 47556 [V- 2306]

Goods

SECOND SALE

■ రెస్టారెంట్ సామానాలు అన్ని ఉన్నాయి. ఇంటీరియర్ లైట్స్ ఫ్రిడ్జ్, 30 గేజ్ స్టైనెస్ స్టీల్ స్టోవ్స్ 3+2, ఆటో కంట్రోల్ ఫ్రీజ్ -1, డీఫ్రీజ్, ఏసీలు -2, బోర్డ్స్-2, పర్నిచర్ సింగిల్ టేబుల్ సీట్-22. 40 లక్షలు విలువైన సామానాలు 15 లక్షలకే ఇచ్చేస్తున్నాం. ఫోన్: 63049 46725 [V- 797400]

Real Estate

FLATS FOR SALE

Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

COMMERCIAL SHOW ROOM

■ Commercial Show Room 2 Floor Building E/F 316 Sq.Yds 40' Road Good Price Immediately Reg. at Suryabagh. Ph : 79958 81655 [V-874]

FLAT FOR SALE

■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2303]

■ గాజువాక 16 కి.మీ. దేవాడ్రపాలెం దగ్గరలో పంచాయతీ ప్లాట్స్ రూ.2800/-, వుడా ప్లాట్స్ రూ.4500/-, ఫార్మ్ లాండ్స్ Sqyd రూ.1500/-. రెసిడెన్షియల్ ఏరియా GVMC లిమిట్స్‌లో కలవు. ఫోన్: 91542 33332, 91336 22282 [V-791075]

■ Sujatha Nagar, 2BHK, Flat For Sale, 41 Lakhs, 1125 Sft. Flat, Car Parking, Lift, Ceiling, Wood Work, Generator Available. Ph: 8019478868. [V- 11469]

PLOT FOR SALE

■ క్రిస్మస్, న్యూ ఇయర్ & సంక్రాంతి సందర్భంగా ఆనందపురం, విజయనగరంలో రెడీ టు కన్‌స్ట్రక్షన్ సైట్ కొనుగోలుపై రూ.1 లక్ష విలువైన ఎలక్ట్రికల్ బైక్ ఫ్రీ లేదా రూ. 1 లక్ష క్యాష్ ఇవ్వబడును. సంప్ర : 73308 11149 [V-2939]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గర్లో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్ హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డును ఆనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ 6,999/- మాత్రమే. ఫోన్: 90307 23499 [V-681]

RENT

■ కమర్షియల్ అద్దెకు 60ft రోడ్, 2 షట్టర్లు, 1200sft, దువ్వాడ బ్రిడ్జి వద్ద, స్టోర్స్/బొటిక్/క్లినిక్/ఆఫీస్/గోడౌన్‌కు అనువైనది. సంప్ర: 9177060061 [C-777269]

TO-LET

■ To Let : 830 sft, First Floor 2 Flats, Plot No-17 at Vinayanagar Layout, Ambativalasa, Vizianagaram. Cont : 91777 55351 [V- 11781]

TO-LET COMMERCIAL

■ 600 Sft. 4th Floor, Lift, Commercial Space (Office) for Rent beside Krishna College MADDILAPALEM, Visakhapatnam. Ph: 94401 22678. [V- 2318]

Services

■ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార రుణం, తక్కువ వడ్డీ, సిబిల్ అవసరం లేదు, NPA కూడా ధరఖాస్తు చేసుకోవచ్చు, సిటీకాపిటల్ సర్వీస్, విష్ణు,87690 57367. [T-222]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797101]

CHANGE OF NAME

I, undersigned RAVELLA SAROJA (old name) W/o. Mallikharjuna Rao resident of # 55-14-112/4, FF-1, Kings Castle Apartment, Near ASR statue Jn., Seethammadhara, Visakhapatnam, Andhra Pradesh, changing my name from RAVELLA SAROJA (old name) to RAVELLA SAROJINI (new name). Shall henceforth I am being called as RAVELLA SAROJINI (new name) for all purposes.

CHANGE OF NAME

I, VIJAYA MOSA, W/o. GURU SWAMY MOSA, D.No.1-128/, Kothapeta opp Community Hall, Chintalakoti Garuvu, West Godavari-534247, (AP). have changed My name from MOSA MARTHA TAJUJA (Old Name) to VIJAYA MOSA (New Name), hence after all my documents and correspondence will continue with my New Name VIJAYA MOSA.

SEPTIC TANK CLEAN

■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2316]

Wanted

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167562]

■ Wanted Sales Executives (M/F) age Below 35 Years Walk - in - From 11am to 5 pm, Jewel Park, Ramatalkies Road. Ph : 93915 66555 [V-17856]

■ రెడీమేడ్‌షాపులో పనిచేయుటకు సేల్స్ స్టాఫ్ కావలెను. లేడీస్‌వ జీ : 9,000/- + కమీషన్ + 4 రోజులు = 11,000/-. జెంట్స్ జీ : 10,000/- + కమీషన్ + 4 రోజులు = 12,000/-. పవన్ షోరూమ్, 5th లైన్, ద్వారకానగర్, వైజాగ్-16. ఫోన్ : 94408 02452, 94406 02456 [V-1344]

■ గాజువాకలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ (Female Only) కావలెను. Qlf : ఇంటర్ / డిగ్రీ, జీతం : 7వేలు. ఫోన్ : 98485 77745, 96666 94545 [V-794500]

■ A Multi Crore org. Required For Admin / Project Managers & Sr. Managers M/F, Age : 35 +, 10yrs Exp. Rtd / VR's, Insurance, Bank Officers Are Preferable. Salary + Benifits Decided After Interview. Cont : 92937 40408 [V-2887]

■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు 19-35 వయస్సు గల యువతులు కావలెను. జీతం : 10,000/- టూ 14,000/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్: 97046 37370. 98499 04532. ఫీజు లేదు. [V-26460]

■ ఉద్యోగ అవకాశాలు : వైజాగ్‌లో నూతనంగా ప్రారంభించబోవు మా సంస్థ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. పూర్తి వివరాలకు సంప్ర : 79892 80348 [V-6347]

■ ఉద్యోగ అవకాశం : 28 సం॥ పూర్తి చేసుకున్న మా సంస్థలో ఈ క్రిందివిధంగా ఉద్యోగాలు కల్పించబడును. మీరు పదవీ విరమణ చేసి ఉన్నారా, నిరుద్యోగులా, పార్ట్ టైం జాబ్ కోసం చూస్తున్నారా, గృహిణులా, వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం చూస్తున్నారా అధిక ఆదాయం పొందాలంటే వయో పరిమితి 30 సం॥ పైబడి 1 సం॥ అనుభవం ఉండాలి. మీ గత ఉద్యోగ అనుభవం బట్టి మీకు తగ్గ ఉద్యోగం / ఆదాయం ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. నెలసరి అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. ఇంటర్వ్యూలు ఈ రోజు & రేపు ఉంటాయి. ఫోన్ : 99854 61280 (S.V. Rao) [V-673]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221890]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ పర్మినెంట్‌గా వర్క్ ఫ్రమ్ హోమ్ కొరకు గృహిణులు, రిటైర్డ్, నిరుద్యోగులు, చిరుద్యోగులు, స్టూడెంట్స్, టీమ్ లీడర్స్ కావలెను. Age:20+, P/F:15K-30K, సెల్: 7989531874. 9494928840. [A-2781]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 04041892546 [G-7994]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జీవీఎంసీలో క్రిస్మస్ వేడుకలు

డాబాగార్డెన్స్: క్రిస్మస్ పురస్కరించుకొని జీవీఎంసీలో శుక్రవారం సూపరింటెండెంట్ హెన్నా నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కమిషనర్ సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు పలువురు అధికారులు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం అనేవి బైబిల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని, ఈ క్రిస్మస్ పండగ అందరిలోనూ వెలుగులు నింపాలని అభిలాషించారు. కమిషనర్ సాయికాంత్‌వర్మ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే అందరికీ సాయపడడమేనని పేర్కొన్నారు. ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికాంబ పాల్గొన్నారు.

కాచిగూడ వరకే మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్

తాటిచెట్లపాలెం: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విశాఖపట్నం-మహబూబ్‌నగర్(12861) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కాచిగూడ వరకు మాత్రమే నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో శనివారం మహబూబ్‌నగర్-విశాఖపట్నం (128620) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కాచిగూడ నుంచి బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.

ఎర్నాకుళం-హతియా మధ్య స్పెషల్ రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఎర్నాకుళం-హతియా-ఎర్నాకుళం మధ్య అన్ రిజర్వుడ్ స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఎర్నాకుళం-హతియా(06131) స్పెషల్ ఈ నెల 22, 29, జనవరి 5వ తేదీల్లో ఎర్నాకుళంలో రాత్రి 11 గంటలకు బయలుదేరి మూడవ రోజు మధ్య రాత్రి 12.12 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 12.17 గంటలకు బయలుదేరి అదే రోజు సాయంత్రం 4.45 గంటలకు హతియా వెళ్తుంది. తిరుగుప్రయాణంలో హతియా-ఎర్నాకుళం(06132) స్పెషల్ ఈ నెల 26, జనవరి 2, 9 తేదీల్లో హతియాలో ఉదయం 11.30 గంటలకు బయలుదేరి రెండవరోజు తెల్లవారు 3.58 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి నాలుగు గంటలకు బయలుదేరి మూడవ రోజు ఉదయం 6.30 గంటలకు ఎర్నాకుళం వెళ్తుంది.

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌కు మరో థర్డ్ ఏసీ కోచ్

హౌరా-తిరుపతి-హౌరా మధ్య నడుస్తున్న హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో థర్డ్ ఏసీ కోచ్‌ను శాశ్వత ప్రాతిపదికన జతచేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. హౌరా-తిరుపతి(20889) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 30వ తేదీ నుంచి, తిరుపతి-హౌరా(20890) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌కు డిసెంబరు 31వ తేదీ నుంచి థర్డ్ ఏసీ కోచ్‌ను అదనంగా జతచేస్తున్నారు.

అప్పన్న భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు

- సింహగిరిపై 'జలప్రసాదం' ప్రారంభం
- దివీస్ సహకారంతో ఏర్పాటు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. సింహగిరిపై దివీస్ లేబొరేటరీస్ ఏర్పాటు చేసిన నాలుగు ఆర్వో వాటర్ ప్లాంట్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం రూ.96 లక్షలతో ఆరు ప్రదేశాల్లో దివీస్ జలప్రసాదం ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాయని, ఇప్పటికే రెండు ప్లాంట్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. శుక్రవారం మరో నాలుగు ప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. భక్తులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఈ ప్లాంట్లు ఉపయోగపడతాయన్నారు. మాస్టర్ ప్లాన్‌ను ఆధారంగా చేసుకుని సింహగిరిని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. దివీస్ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ పలు ఆలయాల్లో ఇప్పటికే జలప్రసాదం ప్లాంట్లు ఏర్పాటు చేసిందన్నారు. దివీస్ ప్రతినిధులు కోటేశ్వరరావు, సురేష్, వరహాలరెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌బాబు, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంపంగి శ్రీనివాసరావు, వారణాసి దినేష్‌రాజ్, దొడ్డి రమణ, సతీష్, పెనుమత్స శ్రీదేవి వర్మ, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈవోలు నరసింహరాజు, నరసింగరావు, డీఈ హరి, పీఆర్వో నాయుడు పాల్గొన్నారు.

సీరియల్స్ పైనే దృష్టంతా..

- టీవీ నటి మేఘనా లోకేష్
- గాజువాకలో సందడి

గాజువాక: టీవీ సీరియల్స్ ద్వారా తనకు ఎనలేని ఆదరణ లభించిందని బుల్లితెర కథానాయిక మేఘనా లోకేష్ అన్నారు. అందుకే సినిమాల్లో అవకాశాలు వస్తున్నా ప్రస్తుతం అటువైపు వెళ్లడం లేదని, తన దృష్టంతా సీరియల్స్‌పైనే ఉందన్నారు. మేఘనా లోకేష్ గాజువాకలో శుక్రవారం సందడి చేశారు. స్థానిక సీఎంఆర్ సెంట్రల్‌లో ఏర్పాటు చేసిన ఒక బ్రాండ్ స్టోర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె ఇక్కడి అభిమానులతో చిట్‌చాట్ చేశారు. ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో సీఎంఆర్ సెంట్రల్‌కు తరలి వచ్చారు.

టాటానగర్-ఎర్నాకుళం బై వీక్లీ ఇకపై ఐదు రోజులు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల డిమాండ్ దృష్ట్యా టాటానగర్-ఎర్నాకుళం-టాటానగర్ మధ్య వారానికి రెండు రోజులు నడుస్తున్న బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను వారంలో ఐదు రోజులు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. టాటానగర్-ఎర్నాకుళం (18189) ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 1వ తేదీ నుంచి టాటానగర్‌లో ప్రతీ సోమ, బుధ, గురు, శుక్ర, ఆదివారాల్లో, ఎర్నాకుళం-టాటానగర్(18190) ఎక్స్‌ప్రెస్ జనవరి 4 నుంచి ఎర్నాకుళంలో ప్రతీ సోమ, బుధ, గురు, శని, ఆది వారాల్లో బయలుదేరుతుంది.

'ఆమరణ దీక్షకు కలిసి రావాలి'

సీతమ్మధార: స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్‌కు సంబంధించి రూ.350 కోట్లకు జిందాల్‌తో ఒప్పందం జరిగిందని, దీనిపై ఉద్యమిద్దామంటే ఉక్కు పోరాట కమిటీ నేతలు సహకరించడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ అన్నారు. ఆశీలమెట్టలోని కె.ఎ.పాల్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ లంచం తీసుకొని డీల్ చేస్తున్నారని, ఆ పదవి నుంచి ఆయన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆమరణ దీక్ష చేసేందుకు రాజకీయ పార్టీలు తనతో కలిసి రావాలని.. ఎక్కడ దీక్ష చేద్దామో నిర్ణయించి ఐదు రోజుల్లో చెప్పాలన్నారు. హరిరామజోగయ్య రాసిన లేఖను పవన్ కల్యాణ్ చదివారా అని ప్రశ్నించారు. జేడీ లక్ష్మీనారాయణ మొదట్లో తనకు మద్దతు ఇస్తానని చెప్పారని, రూ.వెయ్యి కోట్లు అడిగారని ఆరోపించారు.

గాజువాకలో ఆర్కే స్టోర్ పునఃప్రారంభం


స్టోర్‌ను ప్రారంభిస్తున్న యజమాని దినేష్ మోదీ

గాజువాక : గాజువాక మెయిన్ రోడ్‌లోని ఆర్కే స్టోర్‌ను శుక్రవారం పునఃప్రారంభించారు. ఆధునీకరించిన ఈ స్టోర్‌ను ఆ సంస్థ యజమాని దినేష్ మోదీ ప్రారంభించి మాట్లాడారు. తమ స్టోర్‌లో వస్త్రాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ధరల విషయంలో తమకు తామే సాటి అని, ఎటువంటి డిస్కౌంట్లు ప్రకటించకుండానే అతి తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తామని తెలిపారు. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగలకు, వివాహాది వేడుకలకు కావాల్సిన అన్ని రకాల పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, మెన్స్‌వేర్, కిడ్స్ వేర్, బెడ్‌షీట్లు, ఫర్నిషింగ్ వస్త్రాలు అతి తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని రకాల దుస్తులు తాజా స్టాక్స్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు. కస్టమర్లు కుటుంబ సమేతంగా విచ్చేసి గతంలో మాదిరిగా ఆదరించాలని కోరారు.

వీ జ్యువెలరీ మార్ట్ ప్రారంభం


జ్యువెలరీ మార్ట్ ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్


డాబాగార్డెన్స్: హోటల్ మేఘాలయ సమీపంలోని నవరత్న ట్రేడ్ సెంటర్ 6వ అంతస్తులో ఏర్పాటు చేసిన 'వీ జ్యువెలరీ మార్ట్'ను శుక్రవారం ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, నవరత్నం ఎస్టేట్స్ ప్రతినిధి సురేష్‌కుమార్ జైన్ ప్రారంభించారు. వైశ్యరాజు జ్యూయలర్స్ అధినేత వైశ్యరాజు ఫల్గుణరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. మంచుకొండ శ్యామ్, నవరత్న ఎస్టేట్స్ డైరెక్టర్ మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వీ జ్యువెలరీ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఫ్యాక్టరీ ధరకే బంగారు ఆభరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వీవీఎస్ క్లారిటీ, ఈఎఫ్ కలర్ గల డైమండ్స్ క్యారెట్ రూ.49,900 నుంచి ప్రారంభమని, వాటిపై తరుగు, మజూరీ లేదన్నారు. జీఎస్టీ కూడా కస్టమర్ల తరపున తామే చెల్లిస్తామన్నారు. రెగ్యులర్ వెండి వస్తువులపై కూడా తరుగు, మజూరీ లేదన్నారు. అత్యుత్తమమైన డిజైనరీ ఆభరణాలు ఫ్యాక్టరీ ధరకు ఎవరూ ఇవ్వలేరని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ ఖాదర్ కోరారు.

పారిశ్రామిక భద్రత సమష్టి బాధ్యత


మాట్లాడుతున్న రోషిణి అపరంజి

బీచ్‌రోడ్డు: పారిశ్రామిక భద్రత సమష్టి బాధ్యత అని విశాఖ ప్రత్యేక ఆర్థిక మండలి జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజి అన్నారు. సీఐఐ ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం పరిశ్రమల భద్రత అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత, ఓపెన్ కమ్యూనికేషన్ చానల్ ఏర్పాటు, కఠినమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్స్.. ఈ మూడు విధానాలను కఠినంగా అమలు చేయాలన్నారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ వర్మ మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రత చర్యలను నిరంతరం కొనసాగించాలన్నారు. సదస్సులో సీఐఐ రాష్ట్ర వైస్ చైర్మన్ మురళీ కృష్ణ, కన్వీనర్ నారాయణ రాజు పాల్గొన్నారు.

వలకు చిక్కిన సముద్రం పాము



కొమ్మాది: గుడ్లవానిపాలెం సముద్ర తీరం సమీపంలో మత్స్యవేటకు వెళ్లిన మత్స్యకారులకు శుక్రవారం సాయంత్రం పెద్ద సముద్రం పాము వలకు చిక్కింది. ఇది విషపూరితమైంది కావడంతో మత్స్యకారులు అప్రమత్తమై, దానిని మళ్లీ సముద్రంలోనే విడిచి పెట్టారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
S.O.P: No 28/2023
In the matter of succession of movable of late Chelluboina Suresh

Between

1. **Katta Hemanth**, S/o.Late Maheswara Rao, Hindu, aged 35 years, residing at Door No. 10-17-1, Pithani Street, BangarammaTemple, Gollalapalem, Visakhapatnam-530 002
2. **Smt. Chinthapalli Geetha Pavani**, W/o. Rajesh, Hindu, aged 38 years, residing at Door No.7-185, Sagar Nagar, LIG A 141, Visakhapatnam District-530045.
3. **Smt.Chelluboina Nookaratnam**, W/o Late Sekhar, Hindu, aged 43 years, residing at Door No.10-17-1/1, Pithani Dibba, Maharanipeta, Bangaramma Temple,Visakhapatnam-530 002
4. **Smt. Chelluboina Poojitha**, D/o Late Sekhar, Hindu, aged 21 years, residing at Door No.10-17-1/1, Pithani Dibba, Maharanipeta, Bangaramma Temple,Visakhapatnam-530 002
5. **Smt. Chelluboina Likhitha**, D/o. Late Sekhar, Hindu, aged 19 years, residing at Door No.10-17-1/1, Pithani Dibba, Maharanipeta, Bangaramma Temple, Visakhapatnam-530002
6. **Sri. Chelluboina Ramesh**, S/o. Late Sathyam, Hindu, aged 54 years, residing at Door No.10-17-1/2, Pithani Dibba, Maharanipeta, Bangaramma Temple, Visakhapatnam-530 002.

...Petitioners

And

1. The Manager, Punjab National Bank, LIC Building, near RTC Complex, Visakhapatnam.
2. The Manager, The Federal Bank Limited, R.K. Shoppe, Near LIC Building, Near RTC Complex, Visakhapatnam.
3. The Manager, Vijaya Bank, LIC Building, Near RTC Complex, Visakhapatnam.
4. The Manager, State Bank of India, Venkateswara Metta Branch, Visakhapatnam.
5. The Cy. Post Master, Velampeta Post Office, Near Poorna Market, Visakhapatnam.
6. The Manager, Andhra Bank, Dwarakanagar Branch, Visakhapatnam
7. The Manager, State Bank of Hyderabad (presently State Bank of India), Municipal Complex Branch, Visakhapatnam.
8. The Zonal Manager, Unit Trust of India, UTI Technology Services Ltd., Tilak Show Room backside, Dwarakanagar, Visakhapatnam.
9. The Manager, Life Insurance Corporation of India (LIC) City Branch-1, Code-671, LIC Buildings, Near RTC Complex, Visakhapatnam.
10. The Manager, Margadarsi Chit Fund Limited (Chit No. LT 187/HV), Satyasai Commercial Complex, 1st floor, 18-1-18, Maharanipeta, Visakhapatnam.

...Respondents

COURT NOTICE

Please take notice that the above matter was filed by the petitioners 1. Katta Hemanth, 2. Smt. Chinthapalli Geetha Pavani, 3. Smt. Chelluboina Nookaratnam, 4. Smt Chelluboina Poojitha, 5. Smt. Chelluboina Likhitha, 6. Sri Chelluboina Ramesh for grant of Succession Certificate in the petitioners favour with respect of bank deposits of PNB, Federal Bank, Vijaya Bank, SBI, SBH, Andhra Bank, LIC Policies, Margadarsi Chit funds, Units UTI, Postal, KVPS, belongs to late Chelluboina Suresh with the respondent herein. In this regard whoever has objections should appear in the above Court in person or by a pleader duly instructed and appointed and able to answer all material questions relating to the matter on 08-01-2024 at 10:30 A.M and default of any such appearance the matter shall be heard and determined accordingly.

(By order of the Hon'ble Court)
V V SUDHIRU, K SURESH KUMAR
Advocates for petitioners at 1-83-19/3, Sector-3, MVP Colony, Visakhapatnam. Ph: 8886083366

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిర & చరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు దిగువున వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.01.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.

1. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s శ్రీవల్లి షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్టర్డ్ ఆఫీస్: డి.నెం.23-22-21, 2వ అంతస్తు, పాత శివాలయం వీధి, 1 టౌన్ గాంధీ విగ్రహం దగ్గర, విశాఖపట్నం-530001, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ పోలిన బాబు రావు, డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530027. మరియు హామీదారు(లు)/తనఖాదారులు: (3) శ్రీ పోలిన బాబు రావు (డైరెక్టర్), డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530027. (4). శ్రీమతి P.S.V.S ఈశ్వరి (డైరెక్టర్), డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530027. (5). శ్రీ పోలిన రవి కిరణ్, డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం - 530027. (6). శ్రీమతి పోలిన పావని, డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం - 530027. (7) శ్రీమతి పోలిన వెంకటరత్నం, డి.నెం. 58-21-7/1, APSEB కాలనీ, సీతారామ రాజు నగర్, సర్వే నెం. 5/3, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం - 530027. (8) శ్రీ గుమ్మళ్ల రామమూర్తి, డి నెం-32-111, సర్వే నెం. 27-2, 30-2 & 30-3, అనకాపల్లి రోడ్, సబ్బవరం-531116. (9) శ్రీమతి బొజ్జింపల్లి సావిత్రి, భర్త: కృష్ణారావు, డి.నెం. 37-12-12/1 [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 75,00,000/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల రూపాయలు మాత్రమే).
ధరావత్తు సొమ్ము: రూ.7,50,000/- [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 69,00,000/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే).
ధరావత్తు సొమ్ము: రూ. 6,90,000/-(అక్షరాల ఆరు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే).
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 70,000/- (అక్షరాల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8977675709

ఇ-వేలం తేది & సమయం: 25.01.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన.

3. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): M/s M S కన్‌స్ట్రక్షన్స్, 4వ అంతస్తు, శ్రీ నివాసం, 10-27-1 వాల్తేరు అప్‌ల్యాండ్స్, సిరిపురం, ఫ్యాక్టరీ లే-అవుట్, విశాఖపట్నం-530003 మరియు M/s M S కన్‌స్ట్రక్షన్స్, డి.నెం. 5-5-17/1, ముస్తఫా నగర్, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507001. పార్ట్‌నర్లు: 1. మహబూబ్ సుభాని ఖాన్, డి.నెం. 10-51-12-7, ఫ్లాట్ 1బి, ప్రగతి రాయల్ అపార్ట్‌మెంట్, ఆత హాస్పిటల్ దగ్గర, కైలాసమెట్ట, విశాఖపట్నం-530003. 2. శ్రీమతి ముక్తియార్ బేగం, భర్త: ఇస్మాయేల్ ఖాన్, డి.నెం. 6-165, దయ్యాల్వారు, కృష్ణా జిల్లా-521165.

బకాయి మొత్తం: తేది. 30.09.2023 నాటికి రూ. 3,62,14,010.44/- (అక్షరాల మూడు కోట్ల అరవై రెండు లక్షల పద్నాలుగు వేల పది రూపాయలు మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం. 9, టి.ఎస్.నెం. 78, ప్లాట్ నెంబ. 5,6&7 లలో మొత్తం 1999.98 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఆత హాస్పిటల్ రోడ్డు, దక్షిణం: 40' అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.4, ఉత్తరం: ఇతరుల బిల్డింగ్. షెడ్యూల్-బి: షెడ్యూల్-ఎ మొత్తం 1999.98 చ॥గ॥ లేదా 1672.243 చ॥మీ॥ స్థలంలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశిత 45 చ॥గ॥ లేదా 37.625 చ॥మీ॥ వాటాతో "రాయల్", గ్రౌండ్ ఫ్లోర్ (లెవల్-1) లోని 1325 చ॥అ॥ (బాల్కనీలు, వరండాలు మరియు ఇతర ఉమ్మడి ఏరియాలతో కలుపుకొని) ఫ్లాట్ నెం. 1C. హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం: రోడ్డువైపుకు ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ద్వారం మరియు ఉమ్మడి వరండా. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4833/2004.

రిజర్వు ధర: రూ. 71,00,000/- (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే).
ధరావత్తు సొమ్ము: రూ. 7,10,000/-(అక్షరాల ఏడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే).
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8919518082

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. 1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి. 3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి. పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిగణించబడును.

తేది : 13.12.2023, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా